## ఏసుక్రీస్తు మానవులందరి కోసం ఈ లోకానికి వచ్చాడు: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిర్రబోయిన సంతోష్ యాదవ్...



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 20:ఏసుక్రీస్తు సర్వ మానవాళి కోసం ఈ లోకానికి వచ్చారని, అందుకే క్రిస్మస్ ప్రపంచం మొత్తానికి గొప్ప పర్వదిన మని సుబ్రహ్మణ్యస్వామి ఆలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిర్రబోయిన సంతోష్ యాదవ్ అన్నారు. రెజిమెంటల్ బజార్ లోని ఆశ్రయ్ ఆర్ఫనైజ్ హోమ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారుల మధ్యన సంతోష్ యాదవ్ క్రిస్మస్ కేక్ ను చేసి కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిర్రబోయిన సంతోష్ యాదవ్ మాట్లాడుతూ... ఏసుక్రీస్తు కులం , మతం, ప్రాంతం, లింగ భేదం లేకుండా అందర్నీ కాపాడేందుకు మానవుడిగా భూలోకంకు వచ్చాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ పాస్టర్ డాక్టర్ లాజరుస్, యాంకర్ సచిన్ ఠాగూర్, గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఫలించిన బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ పోరాటం...

**– రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డుకు రూ. 40 కోట్లు విడుదల చేయాలని హైకోర్టు ఆదేశం..**



కంటోన్మెంట్ ,తెలంగాణ సేన న్యూస్ 20: గత కొంతకాలంగా కంటోన్మెంట్ బోర్డు కు రావలసిన టీపీటీ చార్జెస్ బకాయిలపై కేసు వేసి పోరాడుతున్న రామకృష్ణ పోరాటం ఎట్టకేలకు ఫలించింది. శుక్రవారం మహేంద్ర హిల్స్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు బాకీ ఉంటే రాష్ట్ర ప్రభుత్వంపై కేసు వేసి 80 కోట్ల రూపాయలను బోర్డుకు రాబట్టడం జరిగిందన్నారు. నాడు ఈ ప్రాంతానికి ఎంపీగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ ప్రాంతానికి చేసింది శూన్యం అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని చెప్పి జాడ లేకుండా పోయాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డు కు ఇవ్వాల్సిన 40 కోట్ల రూపాయలు ఇవ్వకపోతే బిజెపి పార్టీ తరఫున హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వంపై కేసు వేశామని, దీనిపై మూడు నెలలుగా అనేక చర్చలు వాదోపవాదాలు జరిగాయని, చివరగా రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని మళ్లీ కేసు వాయిదా వేయాలని ప్రభుత్వం తరఫున లాయర్ కోర్టును కోరగా కేసు యొక్క పూర్వాపరాలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు. కంటోన్మెంట్ బోర్డు కు రావలసిన 40 కోట్ల రూపాయల బాకీని తక్షణమే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. కోర్టుకు వెళితే తప్ప సమస్య తీరలేదని, ఇది ప్రజల విజయమని అన్నారు. రేవంత్ రెడ్డి తొందరపాటు చర్యలతో అనేక తప్పులు చేస్తున్నారని, కంటోన్మెంట్ ఎన్నికల ప్రచారంలో ఆయన అనేక హామీలు ఇచ్చారు కానీ ఈ ప్రాంత అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని చెప్పారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం : బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె. రామకృష్ణ..



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 20: ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు నిరంతరం కృషి చేస్తున్నట్లు బోర్డు నామినేటెడ్ సభ్యుడు జన్యావుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ నాలుగోవ వార్డు లోని గాంధీ హాట్స్ లో కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జన్యావుల రామకృష్ణ అండర్ డ్రైనేజీ వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బస్తీ బాట కార్యక్రమం ద్వారా ఇటీవల బస్తీలో పర్యటించిన రామకృష్ణ స్థానిక సమస్యలను తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కంటోన్మెంట్ అభివృద్ధికి బిజెపి కట్టుబడి పని చేస్తుందని, ఎన్నడూ లేనివిధంగా గత పది సంవత్సరాలుగా కంటోన్మెంట్ లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ మాటలు చెప్పు మోసం చేశారు... కానీ నిధులిచ్చి అభివృద్ధి చేసిన పాపాన పోలేదని విమర్శించారు. నిన్ననే కోర్టు తీర్పు ద్వారా 40 కోట్లు సాధించామని, అలాగే గతంలో 320 కోట్ల రూపాయలు కంటోన్మెంట్ బోర్డు కు తీసుకువచ్చామని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక చొరవతో రాబోయే కాలంలో కంటోన్మెంట్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయానంద్, రాజ్ మల్లేష్, నాగభూషణం రెడ్డి, ప్రభాకర్, సంతోష్,మహేష్, సరిష్, తదితరులు పాల్గొన్నారు.

## వంగపల్లి అంజయ్య స్వామి సేవలు అభినందనీయం సముద్రాల హరినాథ్



సిద్దిపేట జిల్లా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల హరినాథ్, బుద్ధ సత్యపాల్ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ధార్మిక పరిషత్ రాష్ట్ర అద్యక్షుడు వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో సముద్రాల హరినాథ్ కు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం అంజయ్య స్వామి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్ వ్యాపారంలో రాజకీయాల్లో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సముద్రాల హరినాథ్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని అన్నారు, అనంతరం సముద్రాల హరినాథ్ మాట్లాడుతూ, వంగపల్లి అంజయ్య స్వామి సేవలు అభినందనీయమని, ప్రజలను భక్తి మార్గం వైపు పయనించే విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహిస్తూ ప్రతి మంగళవారం రేణుక ఎల్లమ్మ దేవాలయంలో భక్తులకు అన్నదానం అందజేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు,

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ములుగు జిల్లా ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్రమైన రక్త కొరత ఉందని తెలుసుకున్న చేయూత ఫౌండేషన్ వాజేడు మండలంలోని ఏడ్జర్లపల్లి లోని కొత్తూరు గ్రామంలో బట్ట హరిబాబును సంప్రదించగా అక్కడ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి బ్లెడ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమానికి చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు సాయి ప్రకాష్, ఏటూరునాగారం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మల్లికాంబ మురళి, బట్ట హరిబాబు, శ్రీను, యూత్ ఏఎన్ఎం అనుష, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ




ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎటునాగారం ఎస్సై తాజుద్దీన్ చేతుల మీదుగా అక్కడి యువతకు వాలీబాల్ కిట్ నెట్టు, వాలీబాల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ కేవలం క్రీడల వల్లనే యువత సారికంగా మానసికంగానే దృఢంగా ఉంటారని యువత క్రీడల్లో కూడా రాణించాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తమ వంతు సహాయ సహకారాలు చేస్తామని యువతకి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దొడ కృష్ణ లతో పాటు గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం మండలం లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా ఉంటుంది

**అర్హులు అయిన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు.**



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం లోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి అయుబ్ ఖాన్, ముక్కెర లాలయ్య, వావిలా ఎల్లయ్య కర్ల అరుణ తో కలసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది, ఈ.ఓ రమాదేవి లతో పాల్గొని ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం గ్రామంలో ఉన్న నిరుపేదలైనా అర్హులకు ఏ రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన నియమ నిబంధనలు అన్నీ కూడా అధికారులు చూస్తూ అర్హులైన వారిని గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి విడుతల వారీగా ఇస్తారని అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతి గ్రామంలో అధికారులకు సర్వేలో సహాయ సహకారములు అందించాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వము కొత్త సంవత్సరంలో 2025లో నిరుపేదల, రోజువారి కూలీ ల సంక్షేమం కోసం నెలకు వెయ్యి రూపాయల చొప్పున సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తుందని,రైతులు పడుతున్న బాధలను చూసి దరణి స్థానంలో భూభారతిని తీసుకుని వచ్చే రైతుల బాధలను కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, మరియు శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ మాదుగురి ప్రసాద్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,మాజీ వార్డు మెంబర్స్ కే. రంజిత్, ఇర్సవడ్ల కిరణ్, మాజీ వార్డు మెంబర్ శివాలయం డైరెక్టర్ వలస తిరుపతి,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,బీసీ సెల్ టౌన్ ఉపాధ్యక్షులు రాంలాల్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## హర్యానాలో లో టోర్నమెంట్ ఆడబోతున్నా విద్యార్థులన అభినదించిన లక్ష్మణ్ బాబు

**జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ కు రామన్నగూడెం విద్యార్థులు కు ఆర్థిక సహాయం**



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం మండలం లోని రామన్నగూడెం స్కూల్ లో 51వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని (%=దీవూ%) సైన్స్ ఫెయిర్– 2024 ప్రదర్శనకు ములుగు జిల్లా నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామన్నగూడెం విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొయ్యడ మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ నెల 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు హర్యానాలో నిర్వహించబడే జాతీయస్థాయి సైన్స్ ఫేర్ కు ములుగు జిల్లా జడ్పీహెచ్ఎస్ రామన్నగూడెం పాఠశాలలోని శ్యాంసుందర్ రెడ్డి బయోసైన్స్ ఉపాధ్యాయుడి పర్యవేక్షణలో రక్షిత, .మైథిలి, పదవ తరగతి విద్యార్థులచే తయారుచేయబడినటువంటి ఇంటలిజెంట్ ఆల్కహాల్ డిటెక్షన్ వెహికల్ అలర్ట్ సిస్టం ఫర్ డ్రైవర్స్, అనే ఎగ్జిబిట్ జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారి గైడ్ టీచర్ శ్యాంసుందర్ రెడ్డి ని మరియు వారిని ప్రోత్సహించి నటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్యని కాకులమర్రి లక్ష్మణ్ బాబు అభినదించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రయాణ ఖర్చులకు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు రూపాయలు ( 10,000/–) పదివేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొయ్యడ మల్లయ్య, లక్ష్మణ్ బాబు యొక్క ఔదార్యాన్ని, విద్యార్థులకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి లక్ష్మణ్ బాబు సహకారం అమూల్యమని విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. రక్షిత మరియు మైథిలిల జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ లో భాగస్వామ్యం ద్వారా రామన్నగూడెం పాఠశాలకు మరియు ములుగు జిల్లాకు ప్రతిష్ట తెచ్చారని వారు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడానికి పాఠశాల ప్రయత్నాలు చేస్తుందని కోయ్యడ మల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థం వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు




తెలంగాణ సేన న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం కేంద్రంలోని ప్రథనం వేడుకలో యెట్టి బాబురావు కూతురు హారిక వెడ్స్ సాయినాథ్ నిశ్చితార్థం వేడుకలో పాల్గొన్న ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ములుగు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.వారితో ఏటూరునాగారం మండల అధ్యక్షులు సునీల్ కుమార్, ఖాజాపాషా, తుమ్మ మల్లారెడ్డి, మాదరి రామయ్య, ఆత్మ కమిటీ చైర్మన్, దుర్గం రమణయ్య, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, సిలుముల రాంబాబు, కావిరి నర్సింహా రావు, గోస్కుల రాంబాబు, సిలుముల ప్రవీణ్, కావిరి అంజన్ రావు, సునీల్, రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం లోని ఇంటింటి తనిఖీలు చేసిన పోలీస్ బృందం




ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్: మండల కేంద్రంలోని ఐటిడిఏ క్రాస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో శుక్రవారం ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు పోలీస్ సిబ్బంది ఉదయం తెల్లవారుజామున ముమ్మరంగా ఇంటింటి ని తనిఖీలు నిర్వహించారు. ఇంటి యజమానులు. అద్దెకు ఉంటున్న వారి వివరాలు ధ్రువపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారించి వదిలేశారు. వాహనాల యొక్క ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని. తెలియని వారికి ఇండ్లు అద్దెకు ఇవ్వవద్దన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్ పి ఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చెయ్యాలి




దేవరకొండ: పార్లమెంట్ లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మనువాద ఆలోచనలతో అవమానకరంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అబేద్కర్ ను అవమానించినందుకు దేవరకొండ కోర్టులో కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిరసన వక్యం చేశారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ద్వారా పదవి పొంది,ఆ రాజ్యాంగన్ని రాసిన మేధావిని అవమానించే విధంగా మాట్లాడడం మనువాద భావజాలం కలిన అమిత్ షా ను ప్రధాన మంత్రి మోడీ వెంటనే కేంద్ర కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వినర్ కొమ్ము రాజశేఖర్,టీపీసీసీ లీగల్ సెల్ నాయకులు ఎర్ర కృష్ణ జాంభవ్, సీనియర్ న్యాయవాదులు నెమ్మికాంటి రామశంకర్, వస్కుల శ్రీనివాస్, మాతంగి సురేష్,మద్దిమడుగు రామస్వామి, రాజ్ కుమార్, శంకర్ నాయక్, రామవత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు -

**టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్**



నాంపల్లి మండలం: డిసెంబర్ 20 ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు చేపట్టిన ఇంటింటి సర్వేలో రెవల్లి గ్రామంలో టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించింది అన్నారు ఈ పథకం ద్వారా ఇళ్ళు లేని పేదవారికి ఇంటి స్థలం మరియు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని పారదర్శకమైన ఎంపికకు మొబైల్ యాప్ రెడీ చేసింది. "ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక %–% మొబైల్ యాప్" ఆవిష్కరణ చేసిందని ప్రజా విజయోత్సవంలో భాగంగా ఇవాళ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కల సాకారం చేయనుంది. ఈ యాప్ ద్వారా గత డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు జరిగిన ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను మరోసారి ధృవీకరించకుని లబ్ధిదారుల ఎంపికను చేపడుతుందనీ అన్నారు. ఈ సర్వే కోసం ఇంటికీ వచ్చిన అధికారులకు మి పేరు ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు అందించి మీ ఇంటి ప్రస్తుత పరిస్థితి ని తెలిపేవిధంగా ఫోటో దిగి యాప్ లొ అప్లోడ్ చేసేలా అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సర్వే లో పంచాయతీ కార్యదర్శి సతీష్ రెడ్డి గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ సబ్యులు బట్టు శ్రీను, శ్రీశైలం వంగూరి చంద్రయ్య ఇద్దయ్య జైపాల్ రెడ్డి కొన్రెడ్డీ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## రామ, శివ నామ లిఖిత మహాయజ్ఞంలో పాల్గొనండి



రామ, శివ నామ లిఖిత మహా యజ్ఞంలో పాల్గొని దేవదేవుల ఆశీర్వాదం పొందాలని రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షుడు రామకోటి రామరాజు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో రామకోటి రామరాజు ఆధ్వర్యంలో రామ, శివ లిఖిత పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ నామస్మరణ చేయాలని రామ, శివ లిఖిత మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ 20 వార్డు అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాస్, కృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

